BHARATH SAMACHAR DIGITAL

8, ఏప్రిల్ 2026, బుధవారం భారత్ సమాచార్

హస్తాల్‌పూర్‌లో ముందస్తు బడిబాట కార్యక్రమం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామంలో మంగళవారం ముందస్తు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ బృందం గ్రామంలో పర్యటించి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, నాణ్యమైన భోజనం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు వచ్చే విద్యాబోధన జరుగుతుందని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేస్తామని తెలిపారు.

ఎన్నో సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించినట్లు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలలో అందుతున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించామని, ప్రైవేటు పాఠశాలలో చదివించి డబ్బులు వృథా చేసుకోవద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, నవనీత, సునీత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar